క్లుప్తంగా

ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్



ఆహారపదార్థాలతో విద్యార్థులు

దౌల్తాబాద్(దుబ్బాక): మండల పరిధిలోని గాజులపల్లి పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారన్నారు. వాటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి, బహుమతులు అందించామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి హంస కేతన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీచర్లను నియమించాలి



డీఈఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్

మిరుదొడ్డి(దుబ్బాక): ఖాళీగా ఉన్న పోస్టుల్లో టీచర్లను నియమించాలని కోరుతూ డీఈఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించినట్టు మోతె మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మోతె ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్, సోషల్ టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అయితే వారం రోజుల్లో టీచర్లను నియమిస్తామని డీఈఓ తెలిపారని చెప్పారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ నర్మెట మానసరం జిత్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

సేఫ్టీ మోకులతో రక్షణ



అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వర్లు

అక్కన్నపేట(హుస్నాబాద్): కాటమయ్య సేఫ్టీ మోకులు గీత కార్మికులకు రక్షణ కవచంలా పని చేస్తాయని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. జనగామ, అంతక్కపేట గ్రామాల్లో సోమవారం గీత కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు ప్రమాదాలబారిన పడకుండా సేఫ్టీ మోకులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి మల్లేశం, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవీందర్‌గౌడ్, నాయకులు కుమార్, కృష్ణ, వెంకన్న, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకంలో భాగంగా స్థానిక రైతు వేదికలో సోమవారం ఆయన రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని ఎనిమిది మందికి నాలుగు కిలోల బ్యాగులను అందించామన్నారు. కార్యక్రమంలో ఏఓ వసంతరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో బేస్ లైన్ ఫలితాలు

కొండపాక(గజ్వేల్): విద్యార్థులకు నిర్వహించిన బేస్‌లైన్ పరీక్ష ఫలితాలను ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలని ఎంఈఓ బచ్చలి సత్తయ్య సూచించారు. మండల పరిధిలోని బొబ్బాయిపల్లి, రామునిపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను సోమవారం సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయులు హాజరు రిజిస్టరులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన తల్లిదండ్రుల నమ్మకాలు వమ్ము కాకుండా చూసుకోవాలన్నారు. పాఠశాలలో నిర్వ హించిన బేస్ లైన్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఫలితాలను వెంటనే ఆన్‌లైన్లో నమోదు చేయాలని చెప్పారు. హెచ్‌ఎంలు అశ్విని, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

121 సెల్‌ఫోన్లు అందజేత

సిద్దిపేటకమాన్: వివిధ రకాలుగా పోగొట్టుకున్న 121 మంది సెల్‌ఫోన్లను నూతన టెక్నాలజీ సాయంతో గుర్తించి సోమవారం సీపీ అనురాధ అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీఈఐఆర్ నూతన టెక్నాలజీ సాయంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను గుర్తించి కమిషనర్ కార్యాలయంలో బాధితులకు అందజేశామన్నారు. ఏవరైనా తమ సెల్‌ఫోన్‌లు పోగొట్టుకుంటే సీఈఐఆర్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఈ యాప్ ద్వారా 2,450 సెల్‌ఫోన్‌లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు తెలిపారు.

అర్జీలు సత్వరం పరిష్కరించాలి

- కలెక్టర్ హైమావతి
- ప్రజావాణికి 189 దరఖాస్తులు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హైమావతి

సిద్దిపేటరూరల్: ప్రజావాణిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు అందించిన దరఖాస్తులను శనివారంలోగా పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో అదనపు కలెక్టర్లు గరీమా అగర్వాల్, అబ్దుల్ హమీద్‌తో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. అంతకుముందు జిల్లా అధికారులతో గత ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. మొత్తంగా ప్రజావాణి కార్యక్రమానికి 189 దరఖాస్తులు వచ్చాయి.

10 మంది చొప్పున హాల్‌లోకి అనుమతి

ప్రజావాణిలో గుంపులు గుంపులుగా వస్తూ అర్జీలు అందించడాన్ని పోలీసులు నివారించారు. పది మంది అర్జీదారుల చొప్పున హాలులోకి అనుమతించారు. గత ప్రజావాణిలో కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో పెద్ద మొత్తంలో అర్జీదారులను హాల్‌లోకి పంపించకుండా పోలీసులు డోర్ దగ్గరే ఉండి క్యూలో పంపించారు.

బ్యాంకు రుణాలతో యువతకు ఉపాధి



డీఈఈటీ పోర్టల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సిద్దిపేటరూరల్: జిల్లాలోని యువత బ్యాంక్ రుణాలు తీసుకుని ఇండస్ట్రియల్ రంగాల్లో ఉపాధి పొందవచ్చని కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ తెలంగాణ(డీఈఈటీ) పోర్టల్‌లో నిరుద్యోగ యువత పేరు నమోదు చేసుకోవాలన్నారు. అర్హతల మేరకు వారికి బ్యాంకు ద్వారా రుణాలను అందించి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. అనంతరం ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన పెండింగ్‌లు ఉంటే వెంటనే వాటిని అప్రూవ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. డీఈఈటీ వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

విద్యుత్ ఇవ్వండి

మిరుదొడ్డి(దుబ్బాక): రెండు రోజులుగా విద్యుత్ లేక చీకట్లో అవస్థలు పడుతున్నామని మండల పరిధిలోని అల్వాల చెప్యాల క్రాస్ రోడ్డులోని డబుల్ బెడ్రూం కాలనీ వాసులు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి కాలనీకి కరెంటు సరఫరా చేయాలని కోరారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాలలో వారం రోజుల క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో 16 మంది పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపర్చగా సోమవారం విచారణ జరిపిన న్యాయమూర్తి రూ. 28,500 జరిమానా విధించారు.

పదవీ విరమణ సహజం

సిద్దిపేటజోన్: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని మున్సిపల్ చైర్మన్ మంజుల, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్, వైస్ చైర్మన్ కనకరాజు అన్నారు. మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పనిచేసిన పలువురు సోమవారం పదవీ విరమణ పొందారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ప్రేరణ, మేనేజర్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

దుబ్బాక: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ హేమరాజ్‌సింగ్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వేడివేడి ఆహారాన్నే తినాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు.

నేటి నుంచి కౌన్సెలింగ్

నంగునూరు(సిద్దిపేట): ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం కోసం మంగళవారం నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని రాజగోపాల్‌పేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ తెలిపారు. స్లాట్‌బుక్ చేసుకున్న విద్యార్థులకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, 6 నుంచి కళాశాలలకు ఆప్షన్లు పెట్టుకోవాలని తెలిపారు.

‘బెస్ట్ అవైలబుల్’ బకాయి ఫీజులు చెల్లించాలి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు డీబీఎఫ్ వినతి



వెంకటయ్యకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గజ్వేల్‌రూరల్: బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు డే స్కాలర్, రెసిడెన్షియల్‌లో 26 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద సుమారు రూ. 200 కోట్లు బకాయిలు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజులు చెల్లించాలని ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నాయని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండస్వామి, వివిధ సంఘాల నాయకులు రాజేశ్, పృథ్విరాజ్, శ్రీను, సుధాకర్, లింగన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో గోరింటాకు సంబురాలు



విద్యార్థులతో తహసీల్దార్ సుజాత, ఉపాధ్యాయులు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం గోరింటాకు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలకు అలవాటు పడి మన సంస్కృతీసంప్రదాయాలను మర్చిపోవద్దన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



విద్యార్థులతో నీలకంఠ ఉద్యోగుల సంఘం సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజల అన్నారు. నీలకంఠ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నీలకంఠ సమాజం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. గౌరీ నీలకంఠేశ్వర దేవాలయ భవనంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వెంకటేశ్వర్లు, యోగేశ్వర్, నర్సింహులు, లక్ష్మీరాజం, జనార్దన్, శ్రీనివాస్, సురేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను కాపాడుకోవాలి

దుబ్బాకటౌన్: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అఖిల రాజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఎస్‌ఐ తౌడ సత్యనారాయణ అన్నారు. మల్లయ్యపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారు క్రీడా దుస్తులు అందించారు. ఫౌండేషన్ సభ్యులు సాగర్, అనిల్, రవి, ఉపాధ్యాయులు రాము, సురిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు పంపిణీ

గజ్వేల్: గజ్వేల్ మండలం ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో సోమవారం క్రీడా పరికరాలను అందజేశారు. ఆ క్లబ్ ప్రతినిధులు నేతి శ్రీనివాస్, శ్రీధర్, దొంతుల సత్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాఠశాలను సందర్శించి పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేశ్, ఉపాధ్యాయులు తిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులు అంకిత భావంతో పనిచేయాలి

జీజేఎల్‌ఏ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

సిద్దిపేటఎడ్యుకేషన్: జిల్లా ఇంటర్ విద్యాధికారి(డీఐఈఓ) రవీందర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని అధ్యాపకులు అంకిత భావంతో పనిచేయాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం(జీజేఎల్‌ఏ) జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల రవీందర్‌రెడ్డి ఉత్తమ డీఐఈఓగా అవార్డు తీసుకున్న సందర్భంగా సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయనను సన్మానించారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. డీఐఈఓ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాన్నామన్నారు. అధ్యాపకుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అమరేందర్‌రెడ్డి, నాయకులు కొత్త శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ హక్కులపై అవగాహన అవసరం

అక్కన్నపేట(హుస్నాబాద్)/బెజ్జంకి(సిద్దిపేట): అక్కన్నపేట మండలంలోని పోతారం(జే), బెజ్జంకి మండలంలోని పోతారం గ్రామాలలో ఎస్‌ఐలు సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐలు విజయ్‌భాస్కర్, తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సామరస్యంగా కలిసిమెలసి ఉండాలన్నారు.కార్యక్రమాలలో ఆర్‌ఐ జాహిద్, కార్యదర్శి మహేశ్, బెజ్జంకి డిప్యూటీ తహసీల్దార్ గోపాల్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ వాటర్ ప్యూరిఫైర్ అందజేత

దుబ్బాకటౌన్: రాయపోల్ మండలం అనాజీపూర్ ప్రాథమిక పాఠశాలలో నీల స్వామి రూ.15 వేలు విలువగల వాటర్ ప్యూరిఫైర్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వర్షాకాలంలో వాటర్ ప్యూరిఫైర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

◆ గుడిసెల్లో ఉన్నోళ్లకు ఇళ్లు ఇవ్వరా?

జగదేవ్‌పూర్(గజ్వేల్): గ్రామాల్లో గుడిసెలో నివాసం ఉంటున్న నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులు కాదా? అని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రాజు ప్రశ్నించారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాల్లో పేదలు ఉన్నారని, వారికి ఇందిరమ్మ ఇళ్లు రాలేదని వాపోయారు. మునిగడప గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు తిరుపతి పూరిగుడిసెలో ఉన్నప్పటికి ఇల్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

◆ వలస కూలీలతో ఎస్‌ఐ సమావేశం

బెజ్జంకి(సిద్దిపేట): వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీల కుటుంబాలతో సోమవారం స్థానిక ఎస్‌ఐ తిరుపతిరెడ్డి సమావేశం నిర్వహించారు. సమయపాలన లేకుండా తిరగడం వల్ల స్థానిక ప్రజలు ఆందోళన చెందుతారని, రాత్రి వేళల్లో తిరుగవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వలస కూలీలు పాల్గొన్నారు.

◆ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టండి

హుస్నాబాద్: కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌పై విమర్శలు మానుకుని ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని బీఆర్‌ఎస్ నాయకులు సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదనడం సరికాదన్నారు. సతీశ్‌కుమార్ పది వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. చంద్రయ్య, మల్లికార్జున్‌రెడ్డి, అన్వర్ పాషా, హరీశ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తం

- స్వచ్ఛ సిద్దిపేటే లక్ష్యం
- అర్హులకు ఇళ్లు అందేలా చూద్దాం
- దోమల నియంత్రణకు ఫ్యాగింగ్
- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల



అజెండాలో అంశాలు చదువుతున్న మేనేజర్ శ్రీనివాస్

సిద్దిపేటజోన్: ప్రస్తుతం వర్షాలు కురవడంతో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ మంజుల అన్నారు. మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేసి స్వచ్ఛ సిద్దిపేట సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పెండింగ్ నిధుల విడుదలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కొన్ని వార్డుల్లో పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా పనిచేయడం లేదని సభ్యులు ఫిర్యాదు చేశారు. ఇటీవల కొండ మల్లయ్య గార్డెన్స్‌లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను వేదిక మీదకు ఆహ్వానించకుండా అవమానించారని, మళ్ళీ అలాంటిది జరిగితే ఉపేక్షించేబోమని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రొసీడింగ్ పత్రాలు పొందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకంలో అవకాశం కల్పించాలని సూచించారు. ఎంపీ ఎన్నికల సమయంలో 8వ వార్డులో శంకుస్థాపన చేసినా పూర్తికాని పనులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కుక్కల బెడదకు చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐ, ఉండేలా చూడాలని సూచించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి కట్టడికి ఫ్యాగింగ్ చేయాలన్నారు. అజెండా లోని 13 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ ఆశ్రిత్, కౌన్సిలర్లు సుందర్, యోగి, రవి, సాయికుమార్, రియాజ్, ప్రవీణ్, నాగరాజురెడ్డి, మల్లికార్జున్, శోభారాణి, తస్లీమ్, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు



మద్దూరు(హుస్నాబాద్): రవీందర్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మద్దూరు(హుస్నాబాద్)/గజ్వేల్‌రూరల్/నంగునూరు(సిద్దిపేట): ఉత్తమ సేవలు అందించడం ద్వారానే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఎంఈఓలు అన్నారు. మద్దూరు మండలంలోని లద్నూరు ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన హెచ్‌ఎం పాకల రవీందర్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి హెచ్‌ఎం రవీందర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. రవీందర్ దంపతులను వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోఎంఈఓ మీనాంజనేయులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు సమ్మయ్య, పద్మారెడ్డి, ఎస్‌ఎంసీ భాస్కర్‌చారి తదితరులు పాల్గొన్నారు. అలాగే గజ్వేల్‌లో నిర్వహించిన జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల లైబ్రేరియన్ కేవీఎస్ స్వామి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారావు మాట్లాడారు. విధుల్లో అంకితభావంతో పని చేసే వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. స్వామిని అధ్యాపక బృందం సన్మానించింది. కార్యక్రమంలో అధ్యాపకులు వేణు, సారంగపాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నంగునూరు మండలం నర్మెట ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు అడెపు అశోక్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అశోక్ దంపతులను శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఎంఈఓ దేశిరెడ్డి మాట్లాడుతూ చక్కని బోధనతో ఆకట్టుకున్న ఉపాధ్యాయులు విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో పీజీహెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, నరసవ్వ, నాగార్జురెడ్డి, ప్రకాశం, రత్నాకర్‌రెడ్డి, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సిద్దిపేటకమాన్: పట్టణంలోని పారుపల్లి స్కూల్‌లో 2001–2002 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు పట్టణంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి మధుర క్షణాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. వారికి పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు శ్రీధర్‌గౌడ్ (సీఐ), శ్రీనివాస్, దాసరిరాజు, స్వామినాథ్, వెంకటేశ్, టీచర్లు నారాయణ, నరోత్తంరెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలను విద్యాశాఖ అధికారులు సీజ్ చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆదిత్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, తదితర సామగ్రిని ఏబీవీపీ నాయకులు సోమవారం పట్టుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్‌రెడ్డికి వివరాలు తెలిపి, పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా వివిధ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకొని నిబంధనలు పాటించని పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు.